

**ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో అగ్నిప్రమాదం**

నావికుడు గల్లంతు.. తీవ్రంగా దెబ్బతిన్న యుద్ధనౌక › 7


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA


నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


మంగళవారం TUESDAY 23.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 28 ॥ వెల (Price) రూ.6.50 | తదియ


మంగళవారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి ఉదయం 10-24 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 8-19 వరకు. వర్జ్యం: రాత్రి 2-54 నుంచి తెల్లవారుజామున 4-22 వరకు. రాహుకాలం: పగలు 3-36 నుంచి సాయంత్రం 5-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-16 నుంచి రాత్రి 12-00 వరకు. అమృతకాలం: ఉదయం 10-48 నుంచి పగలు 12-16 వరకు.

• చిన్నబోయిన చదువుపై చిన్నారుల పోరాటం



అస్తవ్యస్తంగా జరిగిన ఉపాధ్యాయుల బదిలీల ఫలితంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రభుత్వ పాఠశాలలో నలుగురు టీచర్లే మిగిలారు. పదోతరగతి వరకు ఉన్నా.. పూర్తిస్థాయిలో టీచర్లు లేరు. దీంతో ఉపాధ్యాయులు కావాలంటూ విద్యార్థులు సోమవారం పాఠశాలకు తాళం వేసి, సూర్యాపేట-ఖమ్మం హైవేపై రాస్తారోకో చేపట్టారు. రెండ్రోజుల్లో టీచర్లను డిప్యూటేషన్‌పై నియమిస్తామని డీఈవో హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.




సాగు భారమై అప్పు పెరిగింది. ఎకరన్నర అమ్మినా రుణం తీరలేదు. ఆటో నడిపినా మిత్తికే సరిపోలేదు. దీంతో నిర్మల్ జిల్లా కుబీర్ మండలం సిర్పెల్లి (హెచ్)కి చెందిన రైతు జాదవ్ మారుతి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ట్రాన్స్‌ఫార్మర్ తీగలను పట్టుకుని ప్రాణం తీసుకున్నాడు.

• మిషన్ భగీరథ నీళ్లు రాక.. భగీరథ ప్రయత్నం



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం చంద్రపల్లి పంచాయతీ పరిధిలోని వీకలగుండం గ్రామస్తులు మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటికి తండ్లాడుతున్నారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ఎర్రవాగును దాటి, మధ్యలో ఉన్న దీవికి వెళ్లి చెలిమెల నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. మహిళలు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటి బిందెలతో నీరు తెచ్చుకుంటున్నా అధికారులు పట్టనట్టు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సభాపర్వం.. సమస్యల తోరణం



లక్షలోపు రుణమున్నా తమకు మాఫీ జరగలేదని ఆరోపిస్తూ సోమవారం నిర్మల్ జిల్లా పొన్కల్‌లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖ ఎదుట ఆందోళనకు దిగిన రైతులు

## మాఫీపై ఫిర్యాదుల వెల్లువ

**ఏఈవోల వద్దకు రైతుల పరుగులు.. బ్యాంకుల వద్ద బారులు**

**డీసీసీబీ, ప్యాక్స్‌ల్లో సగం మందికే రుణమాఫీ**

హైదరాబాద్, జూలై 22(నమస్తే తెలంగాణ): రూ.లక్షలోపు రుణమాఫీ అమలవుతున్న తీరుపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. తొలి జాబితాను చూసిన తరువాత రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రూ.లక్షలోపు రుణమే ఉన్నప్పటికీ తమ పేర్లు జాబితాలో కనిపించకపోవడంతో ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. జాబితాలో పేర్లు ఉన్నవారికి కూడా సంపూర్ణంగా మాఫీ కాలేదని, అరకొరగానే మాఫీ అయిందని రైతులు చెప్తున్నారు. మండల, జిల్లా స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫిర్యాదు సెంటర్లకు, ఏఈవోలకు రైతుల నుంచి వందల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. తమకు రుణమాఫీ అయిందో, లేదో తెలుసుకునేందుకు బ్యాంకుల ముందు రైతులు బారులు తీరుతున్నారు. అక్కడ › 11వ పేజీలో

### 33 వేల మందికి మాఫీ కాలేదు



- ఖాతాలు, సాంకేతిక కారణాలతో ఇబ్బందులు
- సాధ్యమైనంత త్వరలో రెండో విడత : తుమ్మల

› 11

ఒకవైపు నిరుద్యోగుల ఆందోళనలు.. మరోవైపు రైతుల ఆత్మహత్యలు.. వాటికితోడు కరెంటు కోతలు, తాగునీటి వెతలు.. బదిలీల అక్రమాలపై రోడ్డెక్కుతున్న ఉద్యోగులు.. పూరిస్థాయిలో రుణమాఫీ జరగక ఆందోళనలో అన్నదాతలు.. ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు, నేతన్నల బలవన్మరణాలు.. రోజుకో సమస్య ముందుకొస్తున్న తరుణంలో నేటినుంచి రాష్ట్ర శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.



### నాలుగు అంచెల కంచెల నడుమ..

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

**పోలీసుల భారీ బందోబస్తు**

**25న పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్**



## గతి తప్పిన పాలన

### మొద్దునిద్రలో ప్రభుత్వం.. అన్ని వర్గాలు రోడ్లపై



- 30-40 శాతం రైతులకు రుణమాఫీ రానేలేదు
- విద్యుత్తు వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది
- ఫస్ట్‌కే జీతాలిస్తామన్నారు.. నెలల కొద్దీ జీతాల్లేవు
- బీహారీ బ్యాచ్ అన్నారు.. వాళ్లకే కీలక పదవులు
- 8 వేల మంది ఫీల్డ్‌అసిస్టెంట్లకు 2 నెలలుగా జీతాల్లేవ్
- దాదాపు లక్ష కల్యాణలక్ష్మి చెక్కులు పెండింగ్‌లోనే
- నెల దాటినా రైతు బీమా చెక్కులు అందడం లేదు
- మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీమంత్రి హరీశ్

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని, గవర్నెన్స్ రావడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు రోడ్డెక్కేలా ప్రభుత్వ పాలన తయారైందని విమర్శించారు. సోమవారం అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ఆయన.. రుణమాఫీకి, రేషన్‌కార్డుకు సంబంధం లేదని సీఎం చెప్పినా.. రేషన్ కార్డు నిబంధననే అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ అధ్యయనం ప్రకారం క్షేత్రస్థాయిలో 30-40 శాతం రైతులకు రుణమాఫీ అమలు కాలేదని చెప్పారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజనకు రుణమాఫీకి లింక్ పెడుతున్నారని › 11వ పేజీలో

## మిత్తిపై తప్పుడు లెక్క

### కట్టేది 2వేల కోట్లు.. చెప్పేది 7వేల కోట్లు

**వడ్డీలపై లెక్క తప్పిన సీఎం.. అప్పులపై బీద అరుపులు**



- గత ప్రభుత్వ అప్పులపైనా అదే తప్పుడు ప్రచారం
- పదేండ్ల ఆర్థిక వృద్ధి మరువొద్దంటున్న నిపుణులు
- రెండున్నర రెట్లు పెరిగిన తెలంగాణ తలసరి ఆదాయం, జీఎస్డీపీ, పన్ను రాబడి

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): 'అబద్ధం ఆడితే అతికినట్టుండాలి' అన్నది పాతకాలం నాటి నానుడి. కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఒక అబద్ధాన్ని పదేపదే వల్లెవేస్తూ.. అదే నిజమనే భావన కల్పించడానికి ప్రయత్నిస్తున్నారని ఆర్థిక నిపుణులు విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తున్న మిత్తీలపై కాకిలెక్కలు చెప్తున్నారని ఆరోపిస్తున్నారు. 'గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు చేసింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల రూ.7వేల కోట్ల మిత్తీలు కడుతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి మొదటినుంచీ ఆరోపిస్తున్నారు. తాజాగా గురువారం రుణమాఫీ నిధులు విడుదల సందర్భంగా సైతం అవే వ్యాఖ్యలు చేశారు. పైగా 'ప్రతి సారి తిన్నా.. తినకపోయినా.. ఉపవాసం ఉండి అయినా ప్రతి నెల రూ.7వేల కోట్ల మిత్తీలు కడుతున్నాం' అంటూ సానుభూతి › 2వ పేజీలో

## సర్కారు వైఫల్యాలపై సమరమే

**అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వ్యూహమిదే**

- కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీల అమలుకు పట్టు
- నిరుద్యోగ సమస్యలపై నిలదీత.. రుణమాఫీపై రణం
- బడ్జెట్ సెషన్‌లో చర్చకు ఒత్తిడి తేనున్న ప్రధాన ప్రతిపక్షం
- నేడు బీఆర్ఎస్ఎల్పీ సమావేశం.. కేసీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ సమస్యలు, రుణమాఫీ తదితర అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్షం నిర్ణయించినట్టు తెలిసింది. ఈ అంశాలను అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ప్రభుత్వం ముందు ఉంచనున్నది. దాదాపు 10 కీలకమైన అంశాలను చర్చించడానికి పట్టుబట్టాలని ఒత్తిడి తీసుకురానున్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేసే దిశగా › 3వ పేజీలో

### అగ్నిపథ్ స్కీమ్‌లో స్కామ్?

**కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినా అగ్నివీర్‌లుగా ఎంపిక**

**అందరి మార్కుల వెల్లడికి ఆర్మీకి హైకోర్టు ఆదేశం** › 7

**'ది వైర్'లో సంచలన కథనం**

### ఏసీబీకి చిక్కిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ › 10

ఇంజక్షన్ ఆర్డర్‌పై కౌంటర్ దాఖలుకు 50 వేలు డిమాండ్

### సరైన జవాబేదో తేల్చండి

**నీట్‌లో వివాదాస్పద ప్రశ్నపై ఢిల్లీ ఐఐటీని కోరిన సుప్రీంకోర్టు** › 7

## ధరల గాయం.. నగదు సాయం

### పేదలకు ఫుడ్ కూపన్లు, నగదు బదిలీకి ఆర్థికసర్వే-2024 సూచన




- గతంతో పోల్చితే వృద్ధిరేటు అంచనా తగ్గింపు.. ఈసారి జీడీపీ 6.5-7 శాతమే
- చైనా ఎఫ్‌డీఐపై మోదీ సర్కారు ఆసక్తి.. జీసీసీల ఏర్పాటులో కేసీఆర్ సర్కారు భేష్
- ఉద్యోగులను మింగేస్తున్న ఏఐ.. అన్ని రంగాల కొలువులపై తీవ్రప్రభావం
- పెరుగుతున్న స్థూలకాయం.. అనారోగ్యకర ఆహారంతో 54% వ్యాధులు
- రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు మరిన్ని నిధులు పెంచాలి: ఆర్థిక సర్వే-2024
- దేశ ఆర్థికాభివృద్ధిపై ఘన ప్రచారమంతా గాలిబుడగేనని మరోసారి తేటతెల్లం

› 8



## మెరిసిన సిద్దిపేట స్టీల్ బ్యాంక్

**ఆర్థిక సర్వేలో ప్రత్యేక ప్రస్తావన**

సిద్దిపేట, జూలై 22: జాతీయ స్థాయిలో మరోసారి సిద్దిపేట పేరు మారుమోగింది. పార్లమెంట్‌కు సమర్పించిన ఆర్థిక సర్వేలో సిద్దిపేట స్టీల్ బ్యాంక్‌కు ప్రత్యేక గుర్తింపు లభించడం ఇందుకు తార్కాణం. ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చే లక్ష్యంతో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు చేసిన వినూత్న ప్రయత్నానికి నేడు జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కాయి. సిద్దిపేట పట్టణంలో ప్లాస్టిక్ నివారించాలనే ఉద్దేశంతో 43 వార్డులకు గాను 34 వార్డుల్లో ప్రత్యేకంగా స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి › 8వ పేజీలో



## నేడు కేంద్ర బడ్జెట్

- పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మల
- వరుసగా ఏడో బడ్జెట్‌తో మొరార్జీ రికార్డు బద్దలు
- ఈసారైనా ఆదాయం పన్ను ఉపశమనం దక్కేనా? › 7



మూసీ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

## 10 వేల కోట్లివ్వండి

- మూసీ మురుగునీటి శుద్ధికి రూ.4వేల కోట్లు అందించండి
- ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ కోసం 6 వేల కోట్లివ్వండి
- ఓఎంసీలకు ముందుగానే గ్యాస్ సబ్సిడీకి అవకాశమివ్వండి
- పౌర సరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి
- కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్, మంత్రుల వినతులు

› 12

## స్వశక్తి మహిళలకు సర్కారు ధోకా?

### కుట్టు పైసల్లోనూ కత్తిరింపు!

- మాట తప్పిన రేవంత్‌రెడ్డి సర్కార్
- దుస్తుల కుట్టు కూలీ రూ. 50 చెల్లింపు
- రూ.75కు ధర పెంచుతూ జీవో
- ఎస్ఎస్ నిధులు మాత్రమే విడుదల
- అదనంగా రూ.25 చెల్లిస్తారా? లేదా?

**సర్కార్ తీరుపై మహిళల అసహనం**

కరీంనగర్, జూలై 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): విద్యార్థుల యూనిఫామ్ దుస్తుల కుట్టు కూలీ ఒక జతకు రూ. 50 నుంచి రూ. 75కు పెంచుతూ జీవో ఇచ్చినా.. ప్రభుత్వం డబ్బులు మాత్రం ఇంకా చెల్లించలేదు. దుస్తులు చేతికందగానే సమగ్ర శిక్ష ద్వారా కేంద్రం నుంచి వచ్చిన డబ్బులు మాత్రమే విడుదల చేసి, రేయింబవళ్లు కష్టపడ్డ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయిచ్చిందనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఒకటి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివే విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫామ్ దుస్తుల కుట్టు పని › 2వ పేజీలో



సోమవారం సాయంత్రం భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరికను దాటి 49 అడుగులకు చేరిన గోదావరి ప్రవాహ ఉధృతి

## ఉగ్ర గోదావరి

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- ప్రాణహిత వరదతో కాళేశ్వరం వద్ద ఉధృత ప్రవాహం
- జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు పోటెత్తుతున్న వరద
- రాబోయే మూడు రోజులు విస్తారంగా వర్షాలు

› 12

## ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ధరల పెంపు



- 1,375 చికిత్సల రేట్లు సవరణ
- కొత్తగా 163 వ్యాధుల చేరిక
- 54 శాతం పెరగనున్న బడ్జెట్
- మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ధరలను సవరించినట్టు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. 1,375 చికిత్సలకు సగటున 25 శాతం వరకు ధరలు పెంచినట్టు పేర్కొన్నారు. దీంతోపాటు ఆరోగ్యశ్రీలోకి కొత్తగా 163 వ్యాధులను చేర్చుతున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 1,672 ప్యాకేజీలు ఉండగా, కొత్త వాటితో కలిసి 1,835కి పెరిగినట్టు చెప్పారు. ఇటీవలే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. వీటన్నిటి ఫలితంగా ఆరోగ్యశ్రీ బడ్జెట్ ఈ › 11వ పేజీలో


